మన ప్రజాప్రతినిధి దినపత్రిక
సోమవారం,మే 19 2025


# కృష్ణయ్య కు నివాళులు అర్పించిన చిత్తలూరి ప్రసాద్




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 18 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కృష్ణారాం గ్రామంలో తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వర్గీయ మామిళ్ళపల్లి కృష్ణయ్య కు ఘన నివాళులర్పించారు .పిఆర్టియు నేత చిత్తలూరి ప్రసాద్. కిష్టారం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కృష్ణయ్య శనివారం రోజు సాయంత్రం హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 69 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినటువంటి మామిళ్ళపల్లి కృష్ణయ్య ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని అదే స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ఉద్యమకారులు పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో ఘన విజయం సాధించారని ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# మాజీ సర్పంచ్ భాస్కర్ ను పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిది// తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 18:చేగుంట మండలం రాంపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ ఇటీవలే ప్రమాదవశాత్తు కాలుకు గాయాలైన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.రెడ్డిపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ తాడెం వెంగళరావు. రాంపూర్ గ్రామ అధ్యక్షులు అశోక్. యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్. అంకన్న గారి సాయికుమార్ గౌడ్. గోపాల్ రెడ్డి. సంపత్ రెడ్డి. సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు




మనప్రజాప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చిన్న శంకరంపేట/ చేగుంట మే18 :చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కీ. శే. తిగుళ్ల బుజ్జమ్మ కుమార్తె శ్వేత వివాహానికి సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, రైతు బంధు మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాజీ సర్పంచులు కుమార్ గౌడ్ పూలపల్లి యాదగిరి యాదవ్, మండల నాయకులు బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, గొండస్వామి, సుధాకర్ నాయక్ తోట రమేష్ , ఇమ్మడి నరేష్, అత్తెలి నాగరాజు, అజయ్ గౌడ్, బాలమళ్లు, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో పోర్జరీ సంతకాలు

-అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

-బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిక్కుడు అంజయ్య గుజ్జుల చంద్రం వంగ నర్సింహా రెడ్డి మరియు బి జె పి కార్యకర్తలు పోచమైన అశోక్ రాజు



అక్బర్ పేట్ భూంపల్లి//మన ప్రజాప్రతినిధి: అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు గ్రామంలో పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇల్లు అనర్హుల కు కేటాయించారు . రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో విఫలమైందన్నారు. గ్రామ కమిటీ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ వంగ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ఇండ్లు, సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పైరవీకార్లకు తప్ప నిజమైన అర్హులకు అందడం లేదని గ్రామంలోని విచారణ చేస్తే తెలుస్తుంది అన్నారు. అక్బర్ పేట్ భూంపల్లి మండలం 19 గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ అయినాయ్ 18గ్రామాలలో సర్వే పూర్తి అయినయి 17తారీకు నడు ఆల్మస్ పూర్ గ్రామముండగా ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి 16తరకు పిర్యాదు చేయగా ఎం పి డి ఒ జయపాల్ రెడ్డి ఆల్మస్ పూర్ వచ్చి ఇంక్యారీ చేయగా ఇందిరమ్మ కామెటి గ్రామ అధ్యక్షులు గోరెమిండ్ల నర్సిములు తనకు నచ్చిన వారి పేర్లు రాసి. మీ గత కామెటి సభ్యులకు తెలియకుండా పోర్జరీ సంతకాలు చేసి ఎంపీ డి ఒ గారికి 14 తారీకు ఇవ్వడం జరిగింది ఎంపీడీఓ కు అనుమానం వచ్చి ఆల్మస్ పూర్ గ్రామాన్నికి వచ్చి ఇంక్యారీ చేయడం జరిగింది. గ్రామం లొని చిక్కుడు అంజయ్య మాట్లాడుచు గ్రామపంచాయతీ హాల్స మరియు మిగిలిన పని పూర్తిచేయాలి. అని అన్నారు.ఈ ఇంక్యారీ లొకాంగ్రెస్ కమిటీ సభ్యులు నాగురం కిషన్, బండారి కనకయ్య, మండల వనిత, గ్రామ కార్యదర్శి కీర్తన. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం నియామకం ఎప్పుడు...?

- అటకెక్కిన సి అండ్ ఎం.డి హామీ
- సుమారు రూ. 4 కోట్ల తో జి.ఎం కార్యాలయం నిర్మాణం
- 2 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందే దగ్గర ఉన్న జి.ఎం
- 14 మిలియన్ టన్నుల ఉత్పత్తి అందించే సత్తుపల్లికి ఎందుకు జి.ఎం లేరు
- సత్తుపల్లి లో సింగరేణి చరిత్ర 20 సంవత్సరాలు
- ఫలాలు అన్నీ కొత్తగూడెంకు
- జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి జిల్లా అధికారులు , నాయకులు అడ్డుపడుతున్నారంటున్న సత్తుపల్లి కార్మికులు , నాయకులు




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 18 : సత్తుపల్లి లో సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రారంభమై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికి జి.ఎం నియామకం లేకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తున్నా జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం అందని ద్రాక్షలుగానే మిగులుతున్నాయి అని వాపోతున్న జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు. సత్తుపల్లిలో 2005 సంవత్సరం నుండి సింగరేణి సంస్థ కార్యాకలాపాలు సాగిస్తూ, లక్షల మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీస్తూ , కోట్లు గడిస్తుంది.కాని 2 మిలియన్ టన్నుల బొగ్గును అందిస్తున్న కొత్తగూడెంలో జి.ఎం ఉంటుండటంతో సత్తుపల్లి లో కార్మికులు , సిబ్బందికి తలనొప్పిగా మారిందంటున్నారు. సింగరేణి కార్మికులు. సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి చిన్న పనికి కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళాల్సి రావటం తలనొప్పిగా మారిందని , ఇలా కష్టమని భావించిన ఉద్యోగులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి , స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం కార్యాలయం నిర్మించాలని కోరటంతో , ఉద్యోగుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్16న సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినప్పటికి , కార్యాలయాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని , కార్యాలయం నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభ విషయంలో మీనమేశాలు లెక్కిస్తుండటంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని ఉద్యోగులు , కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కోట్లతో నిర్మాణం పూర్తయిన జీ.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం లేకపోవటంతో, వృధాగా మిగిలిపోయిందంటున్నారు కార్మికులు. 20 సంవత్సరాలు చరిత్ర కలిగిన సత్తుపల్లి సింగరేణి లో జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారులు , కార్మిక సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని సత్తుపల్లి లోని పలు సంఘాల నాయకులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.ఎం నియామకం జరిగినట్లయితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు , పలు కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంటుందని , జి.ఎం నియామకం చేపట్టకపోవడంతో చోటా , మోట కాంట్రాక్టులు అన్నీ కొత్తగూడెం వాళ్లకు దక్కుతున్నాయని.సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమవుతాయని కార్మికులు తెలుపుతున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ప్రారంభమైతే సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని కార్మిక సంఘాల నాయకులంటున్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి రవాణా జరుగుతుండటంతో స్వయంగా సి అండ్ ఎండి బలరాం ఉద్యోగులను అభినందించి త్వరలోనే జి.ఎం నియామకం చేపడతామని హామీ ఇచ్చిన పట్టించుకోని స్థానిక అధికారులు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లిని ముందు వరుసలో నిలబెట్టిన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్నా , సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి , రవాణాలో తలమానికంగా ఉన్న సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని కార్మిక సంఘాలు , కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్థిక సాయం



మనప్రజాప్రతినిధి//దేవరకొండ:గుడి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మానవత్వంతో ఆర్థిక సాయం కొమిరి ఎల్లమ్మ మృతి చాలా బాధాకరం గుడిపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన కొమిరి కైలాసం గారి భార్య ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కటిక నిరుపేద కుటుంబీకులైన వీరు వలస వెళ్లి జీవనం సాగిస్తారు. ఇట్టి విషయం తెలుసుకున్న కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎల్లమ్మ మృతికి సంతాపం తెలియజేస్తూ దహన ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి గారు గుడిపల్లి మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్ యాదవ్ గ్రామానికి చెందిన పెద్దలు ఉన్నారు

# పేదల పక్షపాతి ఎర్రజెండా



మన ప్రజాప్రతినిధి తేదీ18/05/2025 ఆదివారం: తిరుమలగిరి మండలం సిపిఐఎనిమిదవ మహాసభ తొండ గ్రామంలో తిపిరాల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో గత మండల సభ నుంచి మొదలుకుని ఈ సభ వరకు మరణించిన అమరవీరులకు మరియు భారత్ పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో మరణించిన భారత జవాన్లకు రెండు నిమిషాలు మహాసభ సంతాపం తెలిపింది.ఈ మండల మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మహాసభలో ఎర్రజెండా ను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి పార్టీ అధిక ధరలు పెంచి కార్మిక,రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుంది. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అరాచకాలనీ సృష్టిస్తుంది. దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చక పోగా పేదల కోసం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో చాలా అవకతవకలు చేస్తూ కమిటీల పేరుతో అనర్హులకు అచ్చం అధికార పార్టీ కార్యకర్తలకే ఇల్లు మంజూరు చేసింది. నిజమైన అర్హులకు అన్యాయం చేసింది. అందుకే ప్రజలు పోరాటాల ద్వారా ప్రభుత్వ పథకాలు పొందాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తారీకున తలపెట్టిన కార్మిక సమ్మెకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో చేసిన తీర్మానాలు తొండ గ్రామ దేవాలయ భూములు, సీలింగ్ భూములు,ఇనాం భూములు, భూస్వాముల చేతుల ఉన్న భూములు అన్ని ప్రభుత్వ అధికారులు సర్వే చేసి పేద ప్రజలకు పంచాలి. పోరెళ్ళ గుట్ట మైనింగ్ లైసెన్స్ ను తక్షణమే రద్దు చేయాలి. తొండ గ్రామం నుంచి వెళ్లే ప్రతి బస్సు బస్టాండ్ ఆవరణంలో ఆపాలి. ప్రభుత్వం తొండ నుండి కడగుట్ట తండాకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి. తిరుమలగిరి మండలంలో బస్సు డిపోను ఏర్పాటు చేయాలి. ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వాలి. కోతుల బెడదను నివారించాలి. అన్ని ఐకెపి సెంటర్లో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. రైతుల మీద మిల్లర్ల దోపిడీ నీ ప్రభుత్వం అరికట్టాలి. రాజీవ్ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి షరతులు లేకుండా రుణం మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి యల్లంల యాదగిరి, మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా , రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తీపిరాల శ్రీకాంత్ , ఏం డి ఏక్ బాల్, ఎల్లంల కొమురెల్లి, పి వెంకన్న, బోండ్ల వెంకన్న,

# పోస్టర్ ఆవిష్కరణ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా వైద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోస్టర్ ఆవిష్కరణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి, జ్యోతిరావు పూలే స్ఫూర్తితో పోరాటం చేద్దాం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల వికలాంగుల మైనారిటీ ఓబీసీ విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి, విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి ఆత్మగౌరవం సామాజిక న్యాయం రాజ్యాధికార పోరాటాలు వర్ధిల్లాలి. కుల నిర్మూలన కోసం ఉద్యమిద్దం. దళిత బహుజన కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళా ఉద్యోగ మేధావుల ఐక్యతలు వర్ధిల్లాలి వివక్షతలు లేని రాజ్యాన్ని స్థాపిద్దాం, అంటూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టని తక్షణమే అమలు జరపాలి, ప్రభుత్వం ప్రైవేటు దళిత ఉద్యోగులపై వేధింపులు అరికట్టాలి ప్రమోషన్ లో రిజర్వేషన్లను ప్రతిష్టపరచాలి, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలి, కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనాలను ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ మరియు డబుల్ ఓటీ సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించాలి, పత్రికా రంగంలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఇండ్లు వైద్య సౌకర్యాలు కల్పించాలి, దళిత విద్యార్థులకు ఉన్నత విదేశీ విద్యను మరియు పారిశ్రామిక రంగంగా స్థిరపడుటకు వడ్డీ లేని రుణాలు అందించాలి, నైపుణ్యం గల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రత్యేక స్పోర్ట్స్ అథారిటీని ఏర్పాటు చేయాలి, ప్రైవేట్ యాజమాన్య సంస్థలలో రిజర్వేషన్లను అమలుపరచాలి, అని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిబంధనలకై ప్రతివారం అంబేద్కర్ ఆశ సాధన కోసం కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా అందరం కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ దళితవిభాగం రాష్ట్ర కన్వీనర్ గడ్డం శ్రీను, జవహర్ నగర్ మాదిగ సంక్షేమ కమిటీ అధ్యక్షులు భైరబాగా జేసుదాస్ చక్రవర్తి, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు కొయ్యడ మొగిలి పాక వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ దళితవిభాగం, జిల్లా కన్వీనర్, విజయ్ శంకర్, గాదె రమేష్, ప్రభాకరు, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, ప్రసాదు,భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**-కాలేశ్వరం సరస్వతీ పుష్కరాలకు స్థానిక యంపి గడ్డం వంశీ కి ఆహ్వానం అందించకపోవడం సిగ్గుచేటు.**
**-దళితుడైనందుకే అవమానం.**
**-యంపికి వెంటనే క్షమాపణ చెప్పాలి**
**-చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



మనప్రజాప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభమైన సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశి కృష్ణకు ఆహ్వానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, దళితుడైనందుకే యంపిని ఆవమానించారని వెంటనే నిర్లక్ష్యం వహించి, వివక్షత చూపించిన దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు జరిగిన అవమానం మేము దళిత జాతికి జరిగిన అవమానం గానే భావిస్తున్నామన్నారు.స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోటోకాల్ విషయంపై మరియు ఫ్లెక్సిలో యంపి ఫోటో లేకుండా చేయడం బాధకరమన్నారు. యంపి ని నిర్లక్ష్యంగా, వివక్షత కనబరచారన్నారు. యంపి కి జరిగిన అవమానం పై మంత్రి శ్రీధర్ బాబు మరియు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ఐఎఎస్ ముఖ్య కార్యదర్శి దేవాదాయశాఖ దీనికి పూర్తి బాధ్యత వహించాలని, యంపీ కి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే





మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :ఆదివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ నుండి ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ వరకు కొవ్వొత్తులు వెలిగించి అవగాహన ర్యాలీ అనంతరం సంఘీభావ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ తో మరణించిన వారిని స్మరించుకుంటూ, ప్రజలలో హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించడం అలాగే ఎవరైతే హెచ్ఐవి వ్యాధితో జీవిస్తున్నారో వారికి, వారి కుటుంబ సభ్యులకు సంఘీభావంగా సపోర్టుగా ఉండేందుకు, కోసం ఈ కార్యక్రమం 1983 నుండి నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ఐవి అవగాహన, నియంత్రణలో పునరా వాసంలో ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఎన్ ఎస్ ఎస్ విబాగం, కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిస్తూ స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని, హెచ్ఐవి నిర్ధారణ అయినవారు ఎఆర్టి మందులు క్రమం తప్పకుండా వాడాలని వారికి ఫాలోఅప్ సేవలు అందించాలని సూచించారు.అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ టి. మదన్మోహన్రావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి టీబీ ఆసుపత్రి మరియు సిఎస్సి పరకాలలో ఐసిటిసి సెంటర్లు పనిచేస్తున్నాయని, ప్రతి పీహెచ్సీ లో హెచ్ ఐ వి టెస్టింగ్ సదుపాయం అందుబాటులో ఉందని అలాగే మొబైల్ వాహనం ద్వారా టెస్టింగ్ మరియు కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని టీబీ ఆసుపత్రిలో ఉన్న సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమములు టెస్టింగ్ మరియు వైద్య శిబిరములు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు అలాగే ఐదు స్వచ్ఛంద సంస్థలు హెచ్ఐవి నియంత్రణలో భాగస్వాములుగా పని చేస్తున్నారన్నారు. 2024-25 లో 55,000 పరీక్షించగా 100 పాజిటివ్ లు నమోదు అయినాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ గీత జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి ఐసీటీసి సూపర్వైజర్, రామకృష్ణ, కమలాకర్ పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం జి ఎం హెచ్ ఆరోగ్య సిబ్బంది ఐ సి టి సి కౌన్సిలర్లు రాపర్తి సురేష్, రాజేందర్ సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం, ఇక్బాల్ భాషల్యాబ్ టెక్నీషియన్లు కరుణా మైత్రి పాజిటివ్ నెట్వర్క్ రవీందర్, మారి విజయ మోహన్ ట్రకర్స్ నవ్య, వర్ద్ గోవర్ధన్, కరునా మైత్రి, ఆర్ డి యం యం ఈశ్వర్, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ నుండి ముస్తాక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సూపర్వైజర్లు ఆశాలు పాల్గొన్నారు

# మారోజు వీరన్న సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఆ సంఘ అధ్యక్షులు మారోజు సోమాచారి సభా అధ్యక్షతన మే 16 నుంచి 31 వరకు నిర్వహించే వర్ధంతి సభలను ఆదివారం రోజున జవహర్ నగర్ జయశంకర్ విగ్రహం వద్ద ఘనంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఎస్పీ పార్టీ అధ్యక్షులు బ్రిరు యక స్వామి, మహనీయుల ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పరశురాము, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుశ్రీ రామదాసు,వెంకటరమణ చారి మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, ఐక్య సంఘం మండల అధ్యక్షుడు రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు కుల సంఘాలు దేశంలో విజయవంతం గా ముందుకు నడుస్తున్నాయి అంటే దళిత బహుజనులు అందరూ తమ తమ హక్కుల కోసం పోరాడుతున్నారంటే అది ఆమహానీయుడు మారోజు వీరన్న స్ఫూర్తినె అన్నారు. అతి తొందరలోనే ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద మారోజు వీరన్న విగ్రహం పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణజేఏసీసలాదారులుసదానందచారి, విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం దేవాలయ కమిటీ చైర్మన్ దయాకర్ చారి,కార్యదర్శి మారోజు నరసింహ చారి, విశ్వబ్రాహ్మణ సంఘ జేఏసీ ఉపాధ్యక్షులు పుల్లయ్య చారి, ప్రచార కార్యదర్శి గాలయ్య చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసోజుయకాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఉపాధ్యక్షులు రామాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు రాళ్ల బండి భైరవ చారి, సీనియర్ నాయకులు రామ్ బ్రహ్మచారి, ఆంజనేయులు చారి, గిరి చారి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు సత్యం చారి, తాటికొండ సూర్య చారి, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



మన ప్రజాప్రతినిధి//ఆలేరు: ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారిని మూటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అఖిల పక్షం నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు..



# బాల్య వివాహాన్ని అడ్డుకున్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, చైల్డ్ లైన్



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :ఆదివారం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట ప్రాంతంలో కళ్యాణ మండపంలో మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లుగా పోలీసులకు అందిన సమాచారంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం పోలీసులు, చైల్డ్ లైన్ అధికారులు సంయుక్తంగా బాల్య వివాహం జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని బాల్య వివాహాన్ని అడ్డుకొని మైనర్లయిన బాల బాలికను రక్షించి ఇరువురు మైనర్ల తల్లిదండ్రులను సి. డబ్ల్యూ.సి ముందు హాజరు పరిచి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు

# ఆరుగ్యారంటీలు పూర్తిగా అమలు ఎప్పుడు?




మనప్రజాప్రతినిధి రాజన్నజిల్లా తేదీ ,18,మే :కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవిగౌడ్ మాట్లాడుతూ అయ్యా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ లతో పాటు 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా వృద్ధులకు 4000 పెన్షన్ మరియు మహిళలకు 2500 పెన్షన్ , వరికి 500 బోనస్ కళ్యాణ్ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, యువతులకు స్కూటీలు, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు, రైతు భరోసా ఎక్కడ పోయాయని, పదిహేడు నెలలు గడుస్తున్న వాటి ఉసే ఎత్తడం లేదు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయం చేస్తుందని అంతే కాకుండా రైతులు ఆరుకాలం పండించి అమ్ముకుందాం అని కల్లాల మీద అరపోస్తే ఆకాల వర్షాలకు ధాన్యం తడిచి ముద్దైన ఈ ప్రభుత్వం పట్టించు కున్న పాపాన పోలేదు అని రైతుల ఆత్మహత్య చేసుకున్న గుండె పోటు తో మరణాలు నమోదు అయిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందాల రాశి ల మీద ఉన్న శ్రద్ధ రైతుల పై లేదు అని ఆయన మండి పడ్డారు. వీటన్నిటిని ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ ఎప్పటికప్పుడు నిలదీస్తు మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు అయ్యేదాకా విడిచి పెట్టేది లేదు అని, ఇప్పటికి అయిన ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని తడిచిన ధాన్యాన్ని కొనాలి అని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేయడం జరిగింది ..ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చిన పథకాలు అమలయ్యేదాకా తెరాస తరుపున పోరాడతామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టేశ్రీనివాస్కొడం వెంకటేష్,అప్రోచ్,అజ్జు, భానుకిరణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ రఘుపాల్ మృతి బాధాకరం





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం : సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి సిపిఎం పార్టి రాష్ట్ర కార్యాలయం ఎం.బి భవన్ లో కామ్రేడ్ రఘు పాల్ పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం వేసి జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించిన సిపిఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అముదాల మల్లారెడ్డి , జల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, ఇతర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మద్దూర్ పోలీసులచే ప్రజా చైతన్య కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం: మద్దూర్ మండలం మర్మముల గ్రామంలో మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచే కనువిప్పు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,యువత సన్మార్గంలో నడవాలి గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మోహన్ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి**
**-ప్రతి ఒక్క వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలి**
**-ఎస్సై ప్రవీణ్ కుమార్**



మనప్రజాప్రతినిధి//కోదాడ :వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు.ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం బాధ్యతగా భావించాలన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కృషి..

**-వరంగల్ - కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయాలని గతంలో కేంద్రాన్ని కోరిన ఎంపీ..**
**-రైల్వే మంత్రిని పలు మార్లు స్వయంగా కలసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ..**
**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసిన కేంద్ర ప్రభుత్వం**



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ ల అభివృద్ధి విషయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవ ఫలించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని నరేంద్ర మోడీ మే 22 వర్చువల్ గా ప్రారంభిస్తున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొనే ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ప్రత్యేక ఆహ్వానం అందింది. పలు విడతల వినతి పత్రాలు సమర్పించి ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చూపెడుతున్న ప్రత్యేక చొరవకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అమృత్ భారత్ పనులకు అవరోధాలు ఏర్పడతాయని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి ఎంపీ తన చొరవతో తెరదించింది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వరంగల్ – కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి కొరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంకల్పించారు. రైల్వేస్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ లో భాగంగా వరంగల్ – కాజీపేట రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ తెలియజేసారు. మొదట 25.41 కోట్లతో అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ ద్వార ప్రస్తుతం వరంగల్ రైల్వేస్టేషన్ ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈనెల 22 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా రైల్వేస్టేషన్ ను ప్రారంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ రైల్వే స్టేషన్ అత్యాధునిక వసతులతో పునఃప్రారంభానికి సిద్ధమైందని ఎంపీ తెలియజేసారు. కాకతీయుల కళా వైభవాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మాణం ఉందన్నారు. ఎలివేషన్, విశాలమైన ఫుటవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టు, ర్యాంపులు, ల్యాండ్ స్కేపింగ్, వెయిటింగ్ హాల్స్ లాంటి అత్యాధునిక వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్ భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ పనులు 40 శాతం పూర్తయ్యాయని వివరించారు. మిగతా పనులు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రిని మరో సారి కలసి కోరనున్నట్లు వెల్లడించారు. విడతల వారీగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో త్వరిత గతిన పూర్తయినందుకు వరంగల్ ప్రజలు ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు


# జవాన్ ఇంటికి శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజాప్రతినిధి//దుబ్బాక:చౌదరపల్లి గ్రామం జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వారి భూమి రక్షణ కోసం నేను ఎప్పుడూ కూడా మీకు అండగా ఉంటానని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ భూమికి సంబంధించిన విషయం గురించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి తో ఈరోజు మాట్లాడినా త్వరలోనే మీ సమస్య పరిష్కారము చేస్తానని వారు భరోసానివ్వడం జరిగింది. దేశం కోసం దేశ పౌరులు భద్రతా కోసం పాటు పడుతున్న జవాన్ కుటుంబాన్ని మేము ఎల్లప్పుడు గుర్తు పెట్టుకుంటామని దేశ రక్షణలో భాగంగా పోరాటం చేస్తున్నటువంటి జవాన్ భూమిని కొందరు భూ కబ్జాదారులు గుంజుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు. ఈ భూమి విషయంలో ఎలాంటి పెత్తందారుల హస్తం ఉన్న వారిని చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి దృష్టికి తీసుకుపోతామని తెలియజేయడం జరిగింది.... అదేవిధంగా దేశ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న జవాన్ రామస్వామి తో ఫోన్లో మాట్లాడి వారికి భరోసాని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# విశ్రాంత ఉపాధ్యాయుడు కవి గాయకుడు ముంద్ర బసవయ్య మృతి



ప్రజాప్రతినిధి కోదాడ : కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి గాయకుడు ముంద్రా బసవయ్య మృతి చెందారు. ఆదివారం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కృషి చేశారు. కవిగా గాయకుడిగా రచయితగా ఎంతోమంది ప్రముఖులచే ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై పుస్తకాలను రాసి సమాజ చైతన్యానికై తన వంతు బాధ్యతగా సమాజానికి ఎనలేని సేవ చేశారు. కాగా వారి మృతి పట్ల కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.